
# UNIT 7

## Lesson 42

### నేనిక్కడపెట్టిన కోటు ఏమైంది?

### WHAT HAPPEND TO THE COAT THAT I KEPT HERE?

| మీ చొక్కా లోపలుంది తెస్తానుండండి!<br>Your shirt is inside. Please wait a while I bring it. | నేనిక్కడ పెట్టిన కోటు ఏమైంది?<br>What happend to the coat that I kept here? |
|---|---|



దేశంలో జేబుదొంగలు ఎక్కువయ్యారయ్యా!

Now-a-days there are a lot more pickpockts in the country!




మీ కబుర్లు ఇంకా పూర్తి కాలేదా అమ్మా!

Mom! Arn't you finished gossiping yet?



సినిమా పేరు చూస్తే గుర్తొచ్చింది; పెరుగు తోడుబెట్టడం మరిచిపోయానండీ!

I am reminded by the name of the movie : I forgot to culture the milk (for curds).



చెప్పులు తెమ్మన్నావుగదా! షాపుదగ్గర నీ సైజు అమ్మాయి కనిపించింది. షాపులోకి పిలిచాను ......

You asked me to buy sandles for you, didn't you !
I found a girl of your size at the shop. I just called her in.




సీనూ! ఇక్కడ నీ కార్టూన్లు పడ్డాయి, చూడు!


Look, Seenu! I see your cartoons have come out.


ఇల్లు ఊడుస్తుంటే కనిపించాయి తీసుకో!


I found them while sweeping the floor. Take them.






దసరా మామూలు చేతిలో
పడితేగాని సంతకం పెట్టను !
I won't sign without taking
Dassara bakshies.
పాడు అలవాటు! ఇది
అబ్బాయి ప్రోగ్రస్ కార్డండీ !
Hell with your habit ! This is
our son's progress report !
PROGRE
REPO


ఆఫీసులో నిద్రపోతున్నావు. ఇది నీ
ఇల్లనుకున్నావా? ఆఫీసనుకున్నావా?
You are sleeping in the office. What do
you think? Is this your house or office?
సారీ సార్! నేను ఇవ్వాళ సెలవు మీద ఉన్నాను.
ఇంట్లో నిద్రపట్టకపోతే ఇక్కడికి వచ్చాను.
Sorry sir! Today I am on leave. I came
here as I couldn't sleep at
home.


ఛీ! ఈ జన్మలో నీకు కాఫీ
చెయ్యటం రాదు.
కషాయంలాగా ఉంది.
Nonsense! You can't learn
how to make coffee in
your life time. It is just
like dicoction.
అది కషాయమే! ఇవ్వాళ
గూడా కాఫీపొడి
తీసుకురావటం మర్చిపోకండి!
Yes, it is dicoction ! Don't
forget to bring coffee
powder today also!


ఎంత పెద్ద కలం తెచ్చానో చూడు. ఇది నీ పుట్టినరోజు కానుక. ఒకసారి సిరా పోస్తే ఒక
నవల పూర్తిచెయ్యవచ్చు!
See how big pen I brought for you! This is my gift for your birthday. Once you
fill it with ink you can write a novel in one go.




## EXERCISES

**a.** Answer the following questions as shown in the model.

**Model (i)** రమా! సాయంత్రం పాఠం చదువుతావా? (నిన్న)
నిన్ననే చదివాను.

1. పద్మా! ఈ సినిమా చూస్తావా? (మొన్న)
2. మీరిద్దరు శర్మను డబ్బడుగుతారా? (నిన్న)
3. మురళీ! రమ కమలకు ఉత్తరం రాస్తుందా? (నిన్న)
4. వాసూ! వాళ్లు ఇప్పుడు అన్నం తింటారా? (ఇందాక)
5. అతను కాఫీ తీసుకుంటాడా? (ఇప్పుడు)

**Model (ii)** ఈ బల్ల జరిగింది. (నేను)
A. నేను ఈ బల్లను జరిపాను.
B. ఇది నేను జరిపిన బల్ల.

1. బ్రెడ్డు కాలింది. (సుగుణ)
2. ఆ పెసరట్టు మాడింది. (నువ్వు)
3. మన బాకీ తీరిందా? (నువ్వు)

**b.** Tick the correct one which completes the sentence

1. తలుపు .......................
   అ. తెరిసాను　　ఆ. తెరిశాను　　ఇ. తెరిచాను
2. సుగుణ వానలో .......................
   అ. తడిచింది　　ఆ. తడిసింది　　ఇ. తడిశింది
3. పాప సరళను .......................
   అ. పిలిచింది　　ఆ. పిలిశింది　　ఇ. పిలిసింది
4. శ్రీధర్ ఒక మైలు .......................
   అ. నడిశాడు　　ఆ. నడిచాడు　　ఇ. నడిపాడు
5. నిన్న నేను వాణ్ణి .......................
   అ. కలిశాను　　ఆ. కలిచాను　　ఇ. కలిసాను
6. అతను బల్లలు .......................
   అ. తుడిచాడు　　ఆ. తుడిశాడు　　ఇ. తుడిసాడు
7. సుగుణ యివ్వాళ ఒక సినిమా .......................
   అ. చూడింది　　ఆ. చూసింది　　ఇ. చూశింది
8. మురళి కుర్చీమీదినించి కింద .......................
   అ. పడాడు　　ఆ. పడ్డాడు　　ఇ. పడ్యాడు

**c.** Fill up the balnks with the conditional forms of the verbs given in the parentheses.

1. శర్మను ............. (పిలు) రాడు.
2. నువ్వు బ్రెడ్డు ............. (కాల్చు) నేను తింటాను.
3. వానలు ............. (కురు) పంటలు పండుతాయి.
4. పాప ............. (ఏడు) బిస్కెట్లు ఇవ్వు!
5. వాళ్లు పూలు ............. (తే) నేను తీసుకుంటాను.
6. నువ్వు డబ్బులు ............. (ఇవ్వు) నేను తీసుకోను.

**d.** (a) Pick out the words which can function as both verb and noun.

కాలు తిను చెయ్యి
పెరుగు జరుగు తాగు చదువు

(b) Pick out the pairs of words which give opposite meanings.

పెరుగు పొడి మంచి
పాడు తగ్గు తడి

**e.** Make your own sentences using the following verbs in present tense, past tense and future negative.

రా కా తే పో

**f.** Respond to the following sentences as shown in the model.

**Model (i)**

రమా! తొందరగా చదువు.
చదివాను; చదవకపోతే ఎలాగండీ!
1. మురళీ! ఇక్కడికి రా!
2. పాపా! ఈ కలం తీసుకో!
3. శారదా! నా పుస్తకం ఇలా తే!
4. బాబు! ఒక మామిడి పండు కొను!
5. కమలా! ఈ బొమ్మను చూడు!
6. ఏమండీ! మీరు తలుపు ముయ్యండి!
7. శర్మా! అక్కడికి పో!
8. పద్మా! నువ్వు ఈ పరీక్షలో పాసుకా!
9. శ్రీధర్! నువ్వే కిటికీలు తెరు!
10. రమా! ఇప్పుడు నువ్వు సరళను కలు!

**Model (ii)**

ఇప్పుడు శర్మ మాట్లాడుతున్నాడు.
ఇప్పుడు మాట్లాడుతున్నది శర్మ.
1. ఇప్పుడు రవి అన్నం తింటున్నాడు.
2. ఇప్పుడు సుగుణ పూలు కోస్తున్నది.
3. ఇప్పుడు పిల్లలు వస్తున్నారు.
4. శ్రీధర్ కాఫీ తీసుకొస్తున్నాడు.
5. అతను టోపీ పెట్టుకుంటున్నాడు.
6. లక్ష్మి గది ఊడుస్తున్నది.
7. వాళ్ళు యిప్పుడు సినిమా చూస్తున్నారు.
8. శర్మ వాళ్ళకు డబ్బులిస్తున్నాడు.

**Model (iii)**

నాకు రెండు తెలుగు పుస్తకాలు కావాలి.
నీకు కావాల్సిన పుస్తకాలు యిక్కడ లేవు.
1. పాపకు తుపాకీ కావాలి.
2. శ్రీధర్ ఒక సినిమా చూడాలి.
3. రమ పూలు పెట్టుకోవాలి.
4. శారద బ్రెడ్డు కాల్చాలి.

**Model (iv)** ఇప్పుడు రవి పాఠం చదువుతూ ఉంటాడా? (కాఫీ–తాగు)
పాఠం చదువుతూ వుండడు. కాఫీ తాగుతూ ఉంటాడు.

1. వాళ్ళు నిద్రపోతూ ఉంటారా? (సినిమా–చూడు)
2. రమ యిప్పుడు అన్నం తింటూ వుంటుందా? (చపాతీలు–చెయ్యి)
3. కమల యిప్పుడు పాడ్తూ వుంటుందా? (రేడియో–విను)

**Model (v)** కమల కాఫీ తాగింది, టీ తాగింది. (ఏమీ)
కమల తాగితే కాఫీ, టీ రెండూ తాగుతుంది. లేకపోతే ఏమీ తాగదు.

1. రవి వచ్చాడు. శర్మ వచ్చాడు. (ఎవరూ)
2. శారద పూలు కోసింది పళ్లూ కోసింది. (ఏవీ)
3. మోహన్ రాత్రీ పగలూ చదువుతాడు. (అసలు)

**g.** Fill up the blanks with తెలుసు/వచ్చు.

| | |
|---|---|
| 1. కమలకు రవి ............................ | 3. రమకు మా ఇల్లు ..................... |
| 2. రవికి పాటలు ............................ | 4. సుగుణకు ఈ విషయం ............. |

**h.** Build up the conversations as shown in the model.

**Model**

రవి : ఇప్పుడు రమ పాడుతుంది.
శర్మ : విమల యింకా పాడదేం?
రవి : కమల పాడితేనే విమల పాడుతుంది.
శర్మ : కమల పాడితేగాని విమల పాడదా?

1. రవి : ఇప్పుడు గోపి సంతకం పెడ్తాడు.
శర్మ : విమల........................?
రవి : కమల........................
శర్మ : కమల........................?

2. రవి : ఇప్పుడు మేం కాఫీ తాగుతాం.
శర్మ : విమల........................
రవి : కమల........................
శర్మ : కమల........................?

3. రవి : ఇప్పుడు సుగుణ మాట్లాడుతుంది.
శర్మ : విమల ...........................?
రవి : కమల ...........................
శర్మ : కమల ...........................?

4. రవి : ఇప్పుడు నేను కూర్చుంటాను.
శర్మ : విమల ...........................?
రవి : కమల ...........................?
శర్మ : కమల ...........................?

5. రవి : ఇప్పుడు సరోజ కథ చెప్తుంది.
శర్మ : విమల...........................
రవి : కమల ...........................
శర్మ : కమల ...........................?

**i.** Rewrite the following sentences as shown in the models.

**Model (i)**

ఈ పుస్తకం నేను చదివాను.

ఇది నేను చదివిన పుస్తకం.

1. ఈ ఉత్తరం నేను రాశాను.
2. ఆ కలం రవి తీసుకున్నాడు.
3. ఈ పండు సుశీల తెచ్చింది.
4. ఆ అబ్బాయి రవిని పిలిచాడు.
5. ఈ బస్సు గుంటూరు పోయింది.

**Model (ii)**

ఈ పుస్తకం నేను చదువుతాను.

ఇది నేను చదివే పుస్తకం.

1. ఈ ఉత్తరం నేను రాస్తాను.
2. ఆ కలం రవి తీసుకుంటాడు.
3. ఈ పండు సుశీల తెస్తుంది.
4. ఆ అబ్బాయి రవిని పిలుస్తాడు.
5. ఈ బస్సు గుంటూరు పోతుంది.

**Model (iii)**

రవి మాట్లాడాడు.

రవి మాట్లాడబోయాడు.

1. సుశీల ఉత్తరం రాస్తున్నది.
2. సోము పాఠం చదువుతాడు.
3. ఇది నేను చెప్పిన కథ.
4. మీరు అన్నం తిన్నారు.

## VOCABULARY

| | |
|---|---|
| కోటు | coat (n.) |
| జేబుదొంగ | pickpocket (n.) |
| కబుర్లు | chat (n.) |
| పెరుగు | curd |
| తోడుపెట్టు | curdle (v.in) |
| తోడు | support, help (n.) |
| నీడ | shadow (n.) |
| చెప్పు | shoe |
| షాపు | shop (n.) |
| కార్టూను | cartoon |
| పడు$_2$ | appear in a magazine (as a story, cartoon and the like) |
| మామూలు | bhaksheesh; tips paid as per custom |
| సంతకం | signature |
| పాడు | bad (adj.) |
| సైజు | size (n.) |
| నిద్రపట్టు | get sleep |
| ఛీ! | nonsense (interjection) |
| జన్మ | birth |
| కాఫీపొడి | coffee powder |
| కానుక | gift (n.) |
| సిరా | ink (n.) |
| కారణం | reason (n.) |